# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 285 సోమవారం 7- 04 - 2025 పేజిలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in


## రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు




**తెలంగాణ ముచ్చట్లు :** స్టాక్ మార్కెట్లకు దూరంగా ఉండాలంటూ కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభ్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ముఖ్యంగా ఆయన యువతకు ఈ సూచన చేశారు. దేశంలో 1 శాతం జనాభా మాత్రమే స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతోందని, స్టాక్ మార్కెట్ల నుంచి డబ్బులు సంపాదించడం అనేది ఒక భ్రమ అంటూ రాహుల్ పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలు విధించిన తరువాత భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని రాహుల్ గాంధీ అన్నారు. బిహార్ లోని బెగూసరాయ్‌లో జరిగిన సభలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై సుంకాలు విధించిన తరువాత స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయన్నారు. దేశంలో ఒక శాతం జనాభా మాత్రమే స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతున్నారని, స్టాక్ మార్కెట్ల నుంచి డబ్బులు సంపాదించాలని అనుకోవడం భ్రమే అవుతుందన్నారు రాహుల్. అయితే ఈ డిజిటల్ యుగంలో చాలా మంది సులభంగా స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టిన నష్టపోతున్నారు. కొంతమంది నష్టాలను భరించలేక ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## ఎండీకి నోటీసులు.

**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్, ఏప్రిల్ 07: ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తోపాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీసులు అందజేశారు.ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు పీఆర్సీ లేదు.. ఇటు జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు

2లో





## వాళ్లకు భట్టి పిలుపు

**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పోలీసు బలగాలను ఉపసంహరిచాలని, వన్యప్రాణుల సంరక్షణకు తగిన చర్యలు చేపట్టాలని హెచ్‌సీయూ వీసీ బీజేరావుకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సోమవారం లేఖ రాశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచె గచ్చిబౌలి సమస్యపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సబ్ కమిటీ సమావేశంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ప్రొఫెసర్ సౌమ్య దేచమ్మ సీసీ, ప్రొఫెసర్ శ్రీపర్ణ దాస్, ప్రొఫెసర్ భంగ్య భూక్య, పౌర సంఘాల ప్రతినిధులు విస్సా కిరణ్‌కుమార్, ఎన్‌ఏపీఎం, వి.సంధ్య, డబ్ల్యూటీజేఏసీ కే. సజయ, డబ్ల్యూటీజేఏసీ, ఇమ్రాన్ సిద్ధిఖీ, సీడబ్ల్యూఎస్ ఇండియా తదితరులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మోహరించిన పోలీసు బలగాలను ఉపసంహరించుకోవాలని మంత్రుల బృందానికి వినతిపత్రం సమర్పించారు.వారు చేసిన విజ్ఞప్తిని మంత్రుల సబ్ కమిటీ సానుకూలంగా స్పందించింది. సబ్ కమిటీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అధ్యాపకులు, రిజిస్ట్రార్ గతంలో చేసిన విజ్ఞప్తిని క్రోడీకరిస్తూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు లేఖ రాశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తి, బోధన, పరిశోధనలకు సురక్షితంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వానికి అచంచల విశ్వాసం ఉందని పునరుద్ఘాటిస్తున్నామని అన్నారు. 2/04/2025న యూనివర్సిటీలో శాంతి భద్రతలు, విద్యార్థులు అధ్యాపకుల భద్రతకు క్యాంపస్‌లో పోలీసులను అందుబాటులో ఉంచాల్సిందిగా హెచ్‌సీయూ రిజిస్ట్రార్ కోరారు. ఆ మేరకు గతంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం. ఉపాధ్యాయ జేఏసీ, పౌర సంఘం సభ్యుల విజ్ఞప్తికి స్పందించి కంచ గచ్చిబౌలి లోని 400 ఎకరాలను మినహాయించి మెయిన్ క్యాంపన్ సమీపంలో పోలీస్ బందోబస్తు ఉపసంహరించుకోవాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం పక్షాన మీకు తెలియజేస్తున్నామని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశానికి అనుగుణంగా 400 ఎకరాలు ఉన్న కంచ గచ్చిబౌలిలో చెట్ల సంరక్షణ తప్ప ఏ ఇతర కార్యకలాపాలకు అనుమతించకూడదని చెప్పిందన్నారు. క్యాంపస్‌లో కార్యకలాపాలు శాంతియుతంగా జరిగేలా హెచ్‌సీయూ సొంత సెక్యూరిటీ ఏర్పాటు చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని లేఖలో డిప్యూటీ సీఎం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. హెచ్‌సీయూ నుంచి లికిత పూర్వకంగా హామీ వచ్చిన తర్వాత పోలీసులను ఉపసంహరిస్తామని తెలిపారు. ప్రభుత్వ0 హెచ్‌సీయూకి సంబంధించిన అంశంలో అందరితోనూ చర్చలకు ఎల్లవేళలా సిద్ధంగా ఉందని ప్రభుత్వ పక్షాన హెచ్‌సీయూ అధికారులు హామీ ఇవ్వాలని అన్నారు విద్య, నైపుణ్యం సామాజిక బాధ్యత సాధించడంలో యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచి పని చేయడానికి సదా సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లేఖలో పేర్కొన్నారు.

## తెలంగాణ నూతన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం



**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలు సోమవారం ప్రమాణ్య స్వీకారం చేస్తున్నారు. పట్టభద్రులు, టీచర్, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పలువురు సభ్యులు ఎమ్మెల్సీలుగా ఎన్నికైన విషయం తెలిసిందే. కొత్తగా ఎనిమిది మంది ఎమ్మెల్సీలు ఎన్నికయ్యారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్ రెడ్డి శంకర్ నాయక్ నెల్లికంటి సత్యం మల్కా కొమురయ్య అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. కాగా ఏడుగురు ఎమ్మెల్సీలు మాత్రమే ప్రమాణస్వీకారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు.ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ..

2లో

## 2 లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం: శ్రీధర్ బాబు



**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ 'ఎడ్గర్ పాంగ్' నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు సోమవారం(ఏప్రిల్ 7) డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అవగాహన ఒప్పందం చేస్తున్నారు. తాజా నిర్ణయంతో రాష్ట్రంలో నిరుద్యోగ ఇంజనీర్లకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్ గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు సింగపూర్ ప్రతినిధులకు వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, అక్కడే ఏర్పాటు చేయబోతున్న ఏఐ యూనివర్సిటీ గురించి తెలిపారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు హబ్ గా హైదరాబాద్ మారుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీ, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయని చెప్పారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్ కే పరిమితం చేయకుండా%ౌ% వరంగల్, కరీంనగర్ లాంటి ఇతర నగరాలకు విస్తరించేలా

2లో

## పెరిగిన సిలిండర్ ధర.

**తెలంగాణ ముచ్చట్లు :** న్యూఢిల్లీ, ఏప్రిల్ 07: న్యూఢిల్లీ, ఏప్రిల్ 07: వంట గ్యాస్ ధరలను కేంద్రం పెంచింది. ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు.ఇక 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం క్లియర్ కట్‌గా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
సోమవారం 7-04- 2024


# ఎండీకి నోటీసులు.

చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్లనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

## 2 లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయడమేప్రభుత్వ లక్ష్యం: శ్రీధర్ బాబు

పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలపై స్థానిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలని ప్రతినిధుల బృందాన్ని కోరారు. టెక్నాలజీ, స్కిల్ డెవలెప్ మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాన్సూల్ వైష్ణవి వాసుదేవన్, ఫస్ట్ సెక్రటరీ(ఎకానమిక్) వివేక్ రఘు రామన్, ఎంటర్ ప్రైజ్ సింగపూర్ రీజినల్ డైరెక్టర్(ఇండియా %-% సౌత్) డేనిస్ టాం తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తుల జీవనశైలే వ్యాధులకు మూలం

### – ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ సీతయ్య



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లోని నడక సాధకులకు 'వాసన్ ఐ కేర్' ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఉచిత వైద్య శిబిరంలో ముఖ్య అతిథిగా హాజరైన నగర ప్రముఖ వైద్యులు డాక్టర్ సీతయ్య వా కర్స్ సభ్యులకు చక్కని జీవన శైలిపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సుమారు 100 మందికి పైగా సభ్యులకు బిపి, షుగర్, కంటి పరీక్షలకై ఉచిత కూ పన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామనాథం, రాకం శ్యామ్ బాబు, విజయ్ కుమార్, వెంకట్, సదా, పద్మ, రమా శేఖరం, రజనీ, సబితా, లలిత, మంగా, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్ఐ ఎమ్. ఐలయ్య



**తెలంగాణ ముచ్చట్లు :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎం ఐలయ్య అన్నారు. మండల పరిధిలోని పసునూరు గ్రామంలో సైబర్ నేరాల పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల మోసాలకు గురి కావద్దని, ఓటిపిల ద్వారా జరిగే మోసాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు .యువత గంజాయి, మద్యపానం లాంటి చెడు వ్యసనాలకు గురి కాకుండా వారి ఉజ్వల భవిష్యత్తు కోసం పై చదువులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.గ్రామంలో యువత ఎలాంటి గొడవల యందు పాల్గొనరాదు. యువత అసాంఘిక కార్యక్రమములలో పాల్గొనరాదు. వ్యక్తి గతమైన, పార్టీల, గ్రూప్ లకు సంబంధించి సమాచారం రెచ్చ గొట్టే కథనాలు పోస్ట్ చేయరాదు. ప్రజా శాంతికి భంగం కలుగజేసే వారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడునని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# తెలంగాణ నూతన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీ గా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని విమర్శించారు. నిరుద్యోగుల సమస్యలపై మండలిలో గొంతు విప్పుతానన్నారు. విద్యాసంస్థలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

## దళిత కుటుంబం తో కలిసి భోజనం చేసిన దయానంద్

**సత్తుపల్లి,ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అందించిన రేషన్ సన్న బియ్యం పథకం అమలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సత్తుపల్లి నియోజకవర్గం లోని పెనుబల్లి మండల పరిధలో కర్రలపాడు గ్రామంలో పర్యటించారు.

ఈ నేపథ్యంలో సన్న బియ్యం లబ్ధిదారులు దళిత కుటుంబాలను కలుసుకొని సన్న బియ్యం గురించి స్వయంగా తెలుసుకొని కర్రలపాడు గ్రామానికి చెందిన సన్న బియ్యం లబ్ధిదారుడు గొల్లమందల రాములు నివాసంలో దయానంద్ కుటుంబం సభ్యులుతో కలిసి భోజనం చేశారు.

కర్రలపాడు గ్రామస్తులు అందరు పేద ప్రజలకు రేషన్ లో సన్న బియ్యం అందించటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు.

ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ



ప్రభాకర్ చౌదరి, కల్లూరు వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు,సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల కాంగ్రెస్ నాయుకులు, గ్రామ కాంగ్రెస్ నాయుకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమందడిలో ఘనంగా బిజెపి ఆవిర్భవ దినోత్సవాలు

### – మండల అధ్యక్షుడు ముప్పూరి చెన్నయ్య



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
పెద్దమందడి మండలంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల అధ్యక్షుడు ముప్పూరు చెన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్దమందడి మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం వద్ద బిజెపి జెండాను ముప్పురి చెన్నయ్య ఎగురవేశారు. అలాగే గట్ల ఖానాపూర్, చీకటోనిపల్లి, చిన్న మందడి, వీరాయపల్లి, పామిరెడ్డిపల్లి గ్రామాలలో బిజెపి జెండాలు పార్టీ నాయకులు ఎగరవేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ముప్పురి చెన్నయ్య మాట్లాడుతూ... బిజెపి పార్టీ ఆవిర్భించిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో కేవలం రెండే ఎంపీ సీట్లు గెలిచిన పార్టీ ఇప్పుడు దేశంలోనే పెద్ద పార్టీగా అవతరించి వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. త్యాగాల పునాదులపై బిజెపి ఆవిర్భవించిందని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముప్పూరి చెన్నయ్య , ఉపాధ్యక్షులు చిన్నగుంట రాములు,ప్రధాన కార్యదర్శి సుక్క మధు, దత్తాత్రేయ రెడ్డి, కార్యదర్శి వెంకటేష్, మండల సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి, స్వాతి రెడ్డి బాలరాజు, మరియు భూత్ అధ్యక్షులు నరేష్, రాజు, రాము, నాగరాజు, బాలకృష్ణ మరియు ఆయా గ్రామాలలో కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం!

- సత్తుపల్లి -ఎం వి ఐ శ్రీనివాసరావు!
- విశ్వశాంతి లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు!

**సత్తుపల్లి,ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ అత్యంత ముఖ్యమని సత్తుపల్లి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే .ఎన్. శ్రీనివాసరావు అన్నారు.

విశ్వశాంతి విద్యాలయంలో సోమవారం "గ్రాడ్యుయేషన్ డే" వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సత్తుపల్లి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే .ఎన్. శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రీ ప్రైమరీ తరగతులు ముగించుకొని ప్రైమరీ విభాగంలోనికి ప్రవేశిస్తున్న సందర్భంగా యూకేజీ విద్యార్థులకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశంస పత్రము, మెడల్స్, బొకేతో అభినందించారు.

శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ...తన ముగ్గురు సంతానం వైద్య విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. మనల్ని బట్టి మన పిల్లల ప్రవర్తన ఉంటుందన్నారు. పిల్లలను సెల్ఫోన్ కు దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. ఇందుకు తల్లిదండ్రులు స్ఫూర్తిదాయకం







కావాలని అన్నారు. పిల్లల ముందు ఉపాధ్యాయులను కించపరిచే విధంగా, చులకన భాగంగా మాట్లాడితే ఆ పిల్లలకు గురువుల పట్ల గౌరవభావం తగ్గుతుందన్నారు. ఇదే జరిగితే చివరకు నష్టపోయేది తల్లిదండ్రులేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# పండితాపురం పశువుల సంతలో సౌకర్యాలు కల్పించాలని వినతి

**-ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పిస్తున్న పండితాపురం గ్రామస్తులు.**



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్దదైన సంతగా పేరుపొందిన కామేపల్లి మండలం పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత ఈ సంవత్సరం రెండు కోట్ల 42 లక్షల 30 వేల రూపాయలకు వేలం నిర్వహించబడింది. ఇంత పెద్ద ఎత్తున సంతకు నిధులు తద్వారా గ్రామపంచాయతీకి ఆదాయం ఉన్నప్పటికీ సంతలో కనీస సౌకర్యాలు లేకపోవడం గమనార్హం. ఈ విషయంపై పండితాపురం గ్రామస్తులు సోమవారం నాడు కామేపల్లిఎంపీడీవో కు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. సంతకు మంగళవారం రాత్రి పూట పశువులను రైతులు బేరగాళ్లు తీసుకొని రావడం వల్ల విద్యుత్ సౌకర్యం సరిగా లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని, నీరు సౌకర్యం సరిగా లేకపోవడం వలన, ఎప్పుడో ఉన్న పాత నల్లాల నుండి నీరు రాకపోవడం, ఎప్పుడో వేసిన బోరు తప్ప మళ్ళీ కొత్తగా పెరుగుతున్న జనాభాకు నీటి సౌకర్యం అందకపోవడం వలన పశువులు జీవాలు ప్రజలు అవస్థలు పడుతున్నారు. వేసవికాలంలో ఇంకా చాలా దారుణమైన పరిస్థితి ఉందని వివరించినట్లు తెలిపారు ఇంకా రెండు బోర్లు వేసి నల్లాలు, హౌస్ లు కట్టించాలని, అంతేకాకుండా సంతలో తరచుగా జేబు దొంగతనాలు, మరియు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగలించడం జరుగుతూ ఉంది. రోడ్లపై దుకాణాలు పెట్టడం వలన ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగి ప్రమాదాలు జరుగుచున్నవని, పోలీస్ వారి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారం ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా ఇచ్చిన వినతి పత్రంపై ఎంపీడీవో స్పందించి సత్వరమే పశువుల సంతలోని సౌకర్యాలను మెరుగుపరచగలమని, సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తెలిపినట్లుగా గ్రామస్తులు వివరించారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య గుగులోత్ రవి మరియు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే పరమావధిగా కెసిఆర్ పాలన సాగింది

## బి.ఆర్.ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** కెసిఆర్ నాయకత్వంలో ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగనున్న బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగింది.

భారీగా తరలివచ్చిన కార్యకర్తలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దిశ నిర్దేశం చేస్తూ..

రజతోత్సవ సభను విజయవంతం చేయుటకు గ్రామగ్రామాన సమావేశాలు సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహించి కార్యకర్తలను,ప్రజలను సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. 25ఏండ్ల బి.ఆర్.ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించాలని కోరుకున్నారు.

తెలంగాణ ఆస్తి కె.సి.ఆర్అని 14ఏండ్ల ఉద్యమ చరిత్ర,10ఏండ్ల అధికారంలో తెలంగాణ కె.సి.ఆర్ నాయకత్వములో సుభిక్షంగా మారిందని కొంతమది కుట్రలు కుతంత్రాల వల్ల అధికారం కోల్పోయిన ప్రజలలో అభిమానం తగ్గలేదని అధికార కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని కె.సి.ఆర్ విలువ బి.ఆర్.ఎస్ పార్టీ అవసరం ప్రజలకు తెలిసివచ్చింది అని అన్నారు. 20రోజులలో నాయకులు మండల,గ్రామ సమావేశాలు పార్టీ పతాక ఆవిష్కరణ చేసి సభ విజయవంతం చేయుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.నాయకులు ఎల్లపుడు ప్రజల మధ్యన ఉండి వారి సమస్యలలో పాలుపంచుకోవాలని అటువంటి నాయకులకే పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రజతోత్సవ సభ విజయవంతంతో పాటు కాంగ్రెస్ ఇచ్చిన



హామీలు రైతు బంధు రైతు రుణ మాఫీ రైతు భరోస,మహిళలకు 2500,తొలం బంగారం,నిరుద్యోగ భృతి వంటి అంశాలు ప్రజలకు వివరించాలని అన్నారు.రజతోత్సవ సభ విజయవంతంతో రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు వస్తాయని సకల జనులు బి.ఆర్.ఎస్ వైపు చూస్తారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.

నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, చంద్రశేఖర్ నాయక్,కురుమూర్తి యాదవ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,పార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్,దిలీప్ రెడ్డి,వనం.రాములు,రాళ్ళ.కృష్ణయ్య,మాణిక్యం,వేణు యాదవ్,వెంకటస్వామి,మాజీ ప్రజాప్రతినిధులు రఘుపతి రెడ్డి,బోర్ల.భీమయ్య,కృష్ణా నాయక్, లక్ష్మమా రెడ్డి, కర్రేస్వామి, రాజశేఖర్,మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ,నాగన్న యాదవ్,ఉంగ్లం. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,సమద్,స్టార్.రహీమ్,ఇమ్రాన్,హేమంత్ ముదిరాజ్,సూర్యవంశం.గిరి జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము,సునీల్ వాల్మీకి క్రాంతి కుమార్ మహిళా నాయకురాలు నందిమల్ల.శారద,నాగమ్మ,జమ్ములమ్మ, సాయిలీలా,కవితా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత అధికారుల పరిష్కార వేదికలో సమస్యలు పరిష్కరించుకోవచ్చు.

## కమిషన్ చైర్మన్ ఎస్.వి.వేణుగోపాల చారి.



**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు.**

వినియోగదారులు విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవడం కోసం జిల్లా వ్యాప్తంగా కన్స్యూమర్ ఫోరం లో సంప్రదించి తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని కమిషన్ చైర్మన్ ఎస్.వి.వేణుగోపాల చారి అభిప్రాయ పడ్డారు.హసన్ పర్తి మండలం నాగారం సబ్ స్టేషన్ లో ఏడిఈ పి.అశోక్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథులుగా వరంగల్ జిల్లా లోకల్ కోర్టు సూపరిండెంట్ మధుసూదన్ రావు, కమిషన్ చైర్మన్ ఎస్.వి.వేణుగోపాల చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులు తమకున్న సమస్యల్ని,అధికారులు ఎవరైనా ఇబ్బందుల గురి చేస్తే వినియోగదారుల ఫోరంలో తమ సమస్యలు చెప్పుకోవడానికి ప్రభుత్వం చక్కటి అవకాశాన్ని కల్పించిందని ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కోరారు. పలు గ్రామాల ప్రజలు తమ సమస్యల్ని చైర్మన్ కి విన్నవించుకున్నారు.కొన్ని సమస్యల్ని చైర్మన్ అక్కడికక్కడే పరిష్కరించి ఇంకేమైనా వినియోగదారుల సమస్యలు ఉంటే జిల్లాలో ఉన్నత అధికారుల పరిష్కార వేదికలో సమస్యలు పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మెంబర్లు కే.రమేష్ నెంబర్ టెక్నికల్ ,రౌతు చరణ్ దాస్,ఎం. రామారావు ఇండిపెండెంట్,హన్మకొండ టౌన్ డి ఈ జీ.సాంబ రెడ్డి,హసన్ పర్తి ఏఈ శిరీష్ కుమార్,చింతగట్టు రూరల్ ఏఈ తరుణ్ కుమార్,చింతగట్టు టౌన్ ఏఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 2కె రన్






**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి పట్టణం – ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఈరోజు ఉదయం సత్తుపల్లి ఐఎంఎ నేతృత్వంలో 2కె రన్ కార్యక్రమం ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించారు.అనంతరం సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ లో పేషంట్స్ కు ఉచిత అల్పాహారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అందించారు.

సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ నుంచి మెయిన్ రోడ్ లో ఓల్డ్ బస్టాండ్ వరకు 2కె రన్ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్స్ , సత్తుపల్లి ప్రముఖులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన చిన్నారెడ్డి

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ 105చెక్కులను 30 లక్షల 7వేల రూపాయల చెక్కులను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. సకాలంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కులు అందజేసినందుకు లబ్ధిదారులు ప్రజా ప్రభుత్వానికి ,చిన్నారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం. రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కమ్మర్ మియా,వనపర్తి జిల్లా మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి పట్టణ కార్యదర్శి అడ్వకేట్ బాబా, వనపర్తి మండల అధ్యక్షుడు నారాయణ,పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రాములు యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు,కోళ్ల వెంకటేష్, జానంపేట నాగరాజు, సాహ దేవుడు,కుమ్మరి గోవిందు,అసిఫ్, బాల్



రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆవుల చంద్రశేఖర్, రాగి అక్షయ్, అనిల్ నాయుడు, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా గట్టు రాజు, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సోప్పరి రమేష్ , మద్దిలేటి, షేర్ పల్లి వెంకటేష్ సాగర్, జానంపేట ఇమ్రాన్, రాఘవేంద్ర రెడ్డి, బాల్ చందర్ ,కొండ రవీందర్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్ , రాములు,బుచ్చన్న, కృపాకర్ రెడ్డి, ఎల్ల స్వామి, బొట్టు శీను, విక్రం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
సోమవారం 7-04- 2024



# నాకు బాబాసాహెబ్ ఆదర్శం!

- తల్లితండ్రుల ప్రోత్సాహమే నన్ను విద్యావంతుడిని చేసింది!
- సర్కారు విద్యే టి.పి.బి.ఓ.గా తీర్చి దిద్దింది!



**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:** నాకు రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితమే ఆదర్శమని ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణ పురపాలక సంఘం పరిధిలో టి.పి.బి.ఓ(టౌన్ ప్లానింగ్ బిల్డింగ్స్ ఆఫీసర్) గా నూతనంగా సర్కారు ఉద్యోగంలో చేరి పని చేస్తున్న యువ ఉద్యోగి మద్దెల వెంకటకిరణ్ సత్తుపల్లి మండల పరిధిలోని రేజర్ల గ్రామ%శీ%లో నివసించే వ్యవసాయ కూలీలు మద్దెల మోహనరావు - సునీత దంపతుల మొదటి కుమారుడు వెంకటకిరణ్.

ప్రాథమిక విద్య నుండి తల్లి తండ్రులు చదువు కోసం ఇచ్చిన ప్రోత్సాహమే తనను విద్యావంతున్నీ చేసిందని మద్దెల తెలిపారు. స్వంత గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి 2015 సంవత్సరంలో పూర్తి చేసి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలలో 9.5 ర్యాంక్ సాధించి మండలంలోనే టాపర్ గా నిలిచాడు.నాడు రేజర్ల పాఠశాల నుండి ఐ ఐ టి బాసర లో సీటు సాధించి బి.టెక్.సివిల్ ఇంజినీర్ విద్యను అభ్యసించి టి.జి. పి.ఎస్.సి.లో 22 సంవత్సరాల కే మున్సిపాల్టీలో టి. పి.బి. ఓ.గా సర్కారు కొలువు సాధించానని తెలిపాడు.చదువుకున్నే రోజులలో సెలవు దినాలలో కుటుంబానికి ఆసరాగా ఉండే దానికి పనులుకెళ్లి కుటుంబానికి ఆసరాగా నిలిచాడు.గ్రూప్ 4 ఏ ఈ లో కూడా మెరిట్ సాధించాడు వెంకట కిరణ్.చిరుప్రాయంలోనే ఉన్నత కొలువును అధిరోహించి ముందుకు సాగుతున్న యువకుడు మద్దెల.మత్తుపానీయాలకు,మద్యపానానికి,అసాంఘిక కార్యకలాపాలకు బానిసలుగా మారుతున్న యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.సర్కారు చదువే తనను టి. పి.బి.ఓ. గా తీర్చి దిద్దిందని వెంకట కిరణ్ తెలిపారు.

# యర్రా శ్రీకాంత్ కు ఎంపీ వద్దిరాజు నివాళి





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** సీపీఎం సీనియర్ నాయకుడు యర్రా శ్రీకాంత్ భౌతిక కాయాన్ని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సందర్శించి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం కార్యాలయంలో జరిగిన సంతాప సభలో రవిచంద్ర యర్రా శ్రీకాంత్ సేవలను కొనియాడారు. ఆయన మరణం కార్మికవర్గానికి తీరని లోటని, శ్రామిక వర్గం మంచి నాయకుడిని కోల్పోయిందని నివాళు లర్పించారు. వద్దిరాజుతో పాటు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కూడా శ్రీకాంత్ భౌతిక కాయానికి నివాళులర్పించారు.

# శారీరక దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపీ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## శ్రీ సలాది రామారావు, మండల విద్యాశాఖ అధికారి



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** మానవసేవయే మాధవసేవ, దివ్యాంగ చిన్నారుల సేవే సర్వజన సేవ:-తప్పనిసరిగా అందరి సహకారం ఉంటేనే ఏదైనా కార్యక్రమం విజయవంతం అవుతుంది, మండలంలోని దివ్యా%శీ%గ చిన్నారులకు ఉన్నతికి సహాయ సహకారాలు అందజేసే వారందరికీ హృదయపూర్వక నమస్కారములు, మన చింతకాని మండల పరిధిలోని శారీరక దివ్యాంగులను మీ ఇంటి చుట్టుపక్కల గాని మీకు తెలిసిన వారు గాని ఉంటే తప్పనిసరిగా ప్రతి బుధవారం జరిగే ఫిజియోథెరపీ వైద్య శిబిరానికి పంపించి ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి,ప్రతి బుధవారంశారీరక వైకల్యం గల చిన్నారులకు ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహణ:-ఈ బుధవారంఉదయం 10గంటల నుండి మన చింతకానిమండల పరిధిలోని లచ్చగూడెం హై స్కూల్ ప్రాంగణంలోఉన్న దివ్యాంగ బాలబాలికల భవితా కేంద్రంలో సంవత్సరం లోపు వయసుగల శారీరక వైకల్యంతో బాధపడుతున్నదివ్యాంగ చిన్నారుల నుండి 19 సంవత్సరంలముల లోపు వరకు వయసు గల శరీరకవైకల్యం కలిగి ఉన్నఈ క్రింది సమస్యలు, పుట్టుకతోనే వచ్చే ఫాక్షిక పక్షవాతం(సెరిబ్రల్ పాలసీ), శరీరంలోని కండరాల మధ్య సమన్వయ లోపంతో బాధపడుతూ కూర్చోడంలోనూ నిలబడడంలోనూ అడుగులు వేయడంలోనూ, నడవడంలోనూ,ఇబ్బంది పడే చిన్నారులకు, మరియు ఇతర శారీరక వైకల్యాల వల్ల తమ పనులు తాము చేసుకోలేని చిన్నారులకు తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో, మరియు చింతకానిమండల విద్యాశాఖ అధికారి గౌరవ సలాది రామారావు గారి పర్యవేక్షణలో ఉచిత ఫిజియోథెరపీ క్యాంపును నిర్వహిస్తున్నాము, దీనికి మన మండల పరిధిలోని శారీరక దివ్యాంగ బాలబాలికలను వారి తల్లిదండ్రులు ఈ ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరానికి తీసుకొని వచ్చి దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము . ముఖ్య గమనిక:-ఇది పూర్తిగా ఉచిత సర్వీస్ దీనికి మీరు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదు గమనించగలరు

మరింత సమాచారం కొరకు కే.ఎస్. కృష్ణారావు ఐఆర్పి చింతకానిమండలం, 6302504078 %డ% 9492244874, భూక్య దస్లి ఐఆర్పి, చింతకాని మండలం 9701611706, మరియు ఫిజియోథెరపీ వైద్య నిపుణురాలు డాక్టర్ జి వసంత 9618608929,ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి పూర్తి వివరములు తెలుసుకోనగలరు, దయచేసి దీనిని పూర్తిగా చదివి అవసరం ఉన్న వాళ్లకు ఫార్వర్డ్ చేయగలరు ధన్యవాదములు

# నాగిలిగొండ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ వేడుకల్లో ఆలయం కమిటీ మెంబర్లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీరామ కళ్యాణ మహోత్సవం అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి తదనంతరం విగ్రహమూర్తులను ఘనంగా ఊరేగించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరూ అన్ని కులాల వాళ్ళు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

# గ్రామ దేవతల ఆరాధనతో.. గ్రామాలు సుభిక్షం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

## వెంపటి లో ఘనంగా ఎలమంచమ్మ జాతర

**తెలంగాణ ముచ్చట్లు :** గ్రామ దేవతల ఆరాధనతో గ్రామాలు సుభిక్షంగా ఉంటున్నాయని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో రెండు రోజుల నుంచి గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న యాదవుల ఆరాధ్య దైవమైన ఎల మంచమ్మ పండుగకు గిరిధర్ రెడ్డి హాజరై ప్రత్యేక స్థానిక నాయకులతో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా పండుగలు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎలమంచమ్మ తల్లి బేరీలకు రూ.10000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.యాదవ మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బుట్టలలో బోనాలు తీసుకువచ్చి తల్లికి సమర్పించి కుటుంబ సమేతంగా ప్రతి ఒక్కరూ మొక్కలు చెల్లించుకున్నారు.అనంతరం సంప్రదాయ నృత్యాలు చేస్తున్న మహిళలు, యువకులతో కలిసి ఆడిపాడి సందడి చేశారు. ఈ వేడుకల్లో వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సగ్గం నరసయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, మాజీ సర్పంచ్ అబ్బ గాని పద్మ సత్యనారాయణ,




# ధాన్యం కొనుగోలు కేంద్రాల అవగాహన సదస్సు

**తెలంగాణ ముచ్చట్లు :** నాగారం మండలంలోని ధాన్యం కొనుగోలు సెంటర్ల ఇన్చార్జిలకు, ట్యాబ్ ఆపరేటర్ కమిటీ మెంబెర్స్ కి సోమవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులకు తగిన సదుపాయాలు కల్పించడం వంటి సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాలకు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఏవో కృష్ణ కాంత్, ఏపీఎం శోభారాణి, సిసి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

## రోటరీ నగర్ మార్కెట్ ను ఫిష్ మార్కెట్ గా మార్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి.....

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### -రోటరీ నగర్ మార్కెట్ ను, శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**రోటరీ నగర్ మార్కెట్ ను ఫిష్ మార్కెట్ గా తీర్చిదిదేందుకు గల సాధ్యాసాధ్యాలు, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

సోమవారం జిల్లా కలెక్టర్ స్థానిక రోటరీ నగర్ మార్కెట్ ను, శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రోటరీ నగర్ మార్కెట్ ప్రస్తుతం ఖాళీగా ఉన్నందున, దీనిని ఫిష్ మార్కెట్ క్రింద వినియోగించుకునేందుకు గల సాధ్య సాధ్యాలను పరిశీలించి నివేదిక అందించాలని సూచించారు. ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు ఎటువంటి మార్పులు చేయాలి అనే దానిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

అనంతరం కలెక్టర్ శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతున్న ఆధునీకరణ, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, డయాస్ ఏర్పాటు, వెనక వైపు లైటింగ్ తగ్గకుండా చర్యలు, గోడలకు ఆకర్షణీయమైన రంగులు వేయడం, సీటింగ్ అరేంజ్మెంట్స్ వంటి అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.

జిల్లా కలెక్టర్ సందర్భంగా జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, పంచాయతీరాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ మహేష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.





## రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలి.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పంటల మార్పిడి విధానం అమలుపై రైతులు దృష్టి సారించాలి
- రైతులలో నమ్మకం కలిగించేలా అధికార యంత్రాగం, సిబ్బంది క్షేత్రస్థాయిలో పని చేయాలి
- లంకాసాగర్ ప్రాజెక్ట్ కట్టపై బైక్ పై ప్రయాణించి క్షేత్రస్థాయిలో నీటి లెవల్స్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
రైతులకు ఎలాంటి వాతావరణ పరిస్థితుల ప్రభావం వలన ఇబ్బందులు కలుగకుండా పంటకు లాభాలు పెంచడమే లక్ష్యంగా యంత్రాంగం సమన్వయంతో ముందస్తు కార్యచరణ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

సోమవారం జిల్లా కలెక్టర్, పెనుబల్లి మండలంలో పర్యటించారు. పెనుబల్లి మండలం అడవిమల్లెల గ్రామంలోని లంకాసాగర్ చిన్న తరహా ప్రాజెక్ట్ ను రైతులు, అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

లంకాసాగర్ ప్రాజెక్ట్ కట్టపై కలెక్టర్, బైక్ పై ప్రయాణించి క్షేత్రస్థాయిలో నీటి లెవల్స్ ను పర్యవేక్షించారు. రైతులతో కలెక్టర్ ముచ్చటిస్తూ వాస్తవ పరిస్థితులను, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ కట్టిన తర్వాత ఇంతవరకు సిల్ట్ తొలగించలేదని సిల్ట్ తొలగిస్తే వాటర్ స్టోరేజ్ పెరుగుతుందని రైతులు కలెక్టర్ కు వివరించారు. లంకాసాగర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు తనకు పంపాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ అదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు పంట మార్పిడి పద్దతిని అలవార్చుకోవాలని లాభాలు వచ్చే పంటలపై దష్టి సారించాలన్నారు. లంకాసాగర్ ప్రాజెక్ట్ వద్ద టూరిజం అభివృద్ధి కి సాధ్యాసాధ్యాలు అంచనా వేస్తామని తెలిపారు.

వాతావరణంలో మార్పుల కారణంగా వేసిన పంట వలన రైతులు నష్టపోతున్నారని, రైతులు ఏ పంట పండించాలనే అంశంపై విస్తృతంగా చర్చ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. వరిపై రైతులు అధికంగా ఆధారపడటం మంచిది కాదని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులు అవగాహన కల్గి ఉండాలని, పంటల మార్పిడి పై అవసరమైన సహాయ, సహకారాలు, జిల్లా అధికారులు అందిస్తారని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

గతంలో సంవత్సరానికి ఎకరానికి వరిపై లాభం వచ్చేదని, ప్రస్తుతం 20 వేల రూపాయల లాభం రాకపోయినా అదే పంటను కొనసాగిస్తున్నారని అన్నారు. ఆయిల్ పామ్, కూరగాయలు, డ్రాగన్ ఫ్రూట్ వంటి ఇతర లాభసాటి పంటల సాగు వైపు రైతులు దృష్టి పెట్టాలని అన్నారు.

రైతులతో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది రెగ్యులర్ గా ఇంటరాక్ట్ అవుతూ ప్రత్యామ్నాయ పంటలపై సమాచారం అందిస్తూ వారిలో నమ్మకం పెంచాలని కలెక్టర్ సూచించారు.

ఆధునికతను రైతుల వరకు చేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. రైతుల దృష్టి కోణంలో పరిశోధనలు జరగాలని కలెక్టర్ తెలిపారు.

నూతన సాగు పద్ధతులు మొదటి పెద్ద రైతుల ద్వారా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు క్షేత్ర స్థాయిలో చూపించి నమ్మకం కలిగించాలని అన్నారు. ల్యాబ్ టు ల్యాండ్ విధానం అమలుపై దృష్టి సారించాలని అన్నారు.

మన రాష్ట్రంలో ప్రభుత్వాలు రైతులకు ఆధునిక సాగు పద్ధతులు అందించాలనే లక్ష్యంతో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించిందని, రైతు వేదికల నిర్మాణం, రైతు నేస్తం వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతు నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ముందుండి సాగు పద్ధతులపై మార్పు తీసుకొని రావాలని అన్నారు. నీటి పారుదల, విద్యుత్తు, రెవిన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే మంచి ఫలితాలు సాధ్యం అవుతాయని అన్నారు. సమన్వయంతో పనిచేయడం వల్ల ఖమ్మం జిల్లాలో ఎకరం పంట కూడా ఎండిపోకుండా ఉందని అన్నారు.


రైతులకు క్షేత్ర స్థాయిలో సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా మనమందరం పని చేయాలని అన్నారు. ప్రస్తుతం మనకు యువత వ్యవసాయ రంగంలోకి రావడం లేదని, భవిష్యత్తులో దేశ ఆహార భద్రత మరోసారి ముప్పుకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. రైతులు పండించిన వరి పంట విస్తీర్ణం, పంట కోతల సమయం, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు పంటలు తీసుకుని వస్తారనే అంశం వ్యవసాయ శాఖ ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ చేయాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ ఏర్పాటు చేశామని తెలిపారు. వేయింగ్ యంత్రాలను, తేమ యంత్రాల పని తీరు , త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

కోతుల సమస్యలు ఉన్నాయని రైతులు తెలుపగా, అటవీశాఖ ఆధ్వర్యంలో అడవిలో పండ్ల చెట్ల పెంపకం చేపట్టారని 3 ఏండ్లలో వాటిని అడవిలోకి వాపస్ పంపే ప్రక్రియ చెప్పడతామని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, తహసీల్దార్ గంటా ప్రతాప్, ఎంపిడిఒ అన్నపూర్ణ, సంబంధిత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు
## హెచ్చరించిన ఎస్సై సృజన్ కుమార్



**తెలంగాణ ముచ్చట్లు :** అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సృజన్ కుమార్ హెచ్చరించారు. సోమవారం దేవరుప్పుల మండలంలోని సిత్య తండాలోని గుగులోత్ యాకూబ్ ఇంటి ఆవరణంలో నాలుగు క్వింటాలు రేషన్ బియ్యం నిలువ చేయగా పక్క సమాచారంతో రేషన్ బియ్యాన్ని పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసిన ఎస్ఐ సృజన్ కుమార్ .ఎవరైనా ఇలాంటి నేరాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. కానిస్టేబుల్ యాకేష్. తదితరులున్నారు.

## మంచు తుఫాన్ లో సీతారాముల కల్యాణం!
### మిథిలా స్టేడియం లో పొగ మంచు ఏర్పాటు!





**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
భద్రాద్రి సీతారాముల కల్యాణం తిలకించేందుకు లక్షలాది భక్తులు దక్షిణ అయోధ్య బాట పట్టారు. శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో సీతారాముల కల్యాణం.. అంగరంగ వైభవంగా జరగింది. ఇందుకోసం మిథిలా స్టేడియం అందంగా ముస్తాబైంది. సీఎం రేవంత్ రెడ్డి దంపతులు స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

కళ్యాణం తిలకించటానికి వచ్చే భక్తులకు వేసవి తాపం నుంచి సేద తీరేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పటేల్ చోరవతో తొలిసారిగా మిథిలాస్టేడియంలో పొగ మంచు ఏర్పాటు చేశారు. ఫినోలెక్స్ ప్లాసాన్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ కె నరసింహారావు నేతృత్వంలో స్టేడియం లోని సుమారు లక్ష చదరపు అడుగుల్లో 800 ఫాగర్స్ ను సుమారు 20 అడుగుల ఎత్తులో పొగ వెదజల్లే పరికరాలు ఐదువేల మీటర్ల పైపు ద్వారా ఏర్పాటు చేశారు.

# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం.





**తెలంగాణ ముచ్చట్లు : :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేవ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని, సేవ్ హాస్పిటల్ నందు కార్డియాలజీ, యూరాలాజీ,న్యూరాలాజీ,జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ,పీడియాట్రిక్స్ మొదలైన సేవలు తక్కువ ధరలకే సామాన్యులకు అందుబాటులో ఉన్నాయని ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని హాస్పిటల్ ఎం.డి సామ రాజి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ.. వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని.. తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు.ఇలాంటి వైద్య శిబిరాలు తరచూ ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న సేవ్ హాస్పిటల్ యాజమాన్యానికి, సిబ్బందిని అభినందించారు.
ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి,మాస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ఎమ్మెల్యే మందుల సామేలు

**తెలంగాణ ముచ్చట్లు :** రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే సామేలు అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ ర్యాలీని ప్రారంభించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రపంచ దేశాలకు దిక్సూచిగా నిలిచిన భారత రాజ్యాంగాన్ని కేంద్రంలోని బీజేపీ విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతోందని, రాజ్యాంగం ద్వార సంక్రమించిన ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు దొంగరీ గోవర్ధన్, జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ యాత్ర మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో, కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన అజయ్, ఉప్పుల రాంబాబు, కొండ రాజు, వీరబోయిన గంగరాజు, అక్కనపల్లి నరేష్, కలకోట్ల మల్లేష్, బొంకూరి రమేష్, అక్కినపల్లి రాములు, నారాయణదాసు వెంకన్న, వీరబోయిన రాములు, కటకం సూరయ్య, లింగమల్లు, శ్రీను,ఆకారపు సైదులు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అని తేలిపోయింది

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అని తేలిపోయిందని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు.సోమవారం పరకాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ నెల 27 నిర్వహించే రజతోత్సవ సభ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభం కానున్నదని జోస్యం చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అని,ప్రజలు కూడ కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని గ్రహించారని అన్నారు.ప్రజలకు భయపడే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడంలేదన్నారు.బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు.రజతోత్సవ సభకు నియోజకవర్గం నుండి 25వేల మంది పార్టీ శ్రేణులు తరలి వెళ్తున్నట్లు తెలిపారు.ఆ సభను ఉద్దేశించే పరకాల పట్టణ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.వార్డుల వారిగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని కార్యకర్తలకు





సూచించారు.పార్టీ నాయకులు కొంత కాలం ఓపిగ్గా ఉండాలన్నారు.రానున్న రోజులు బిఆర్ఎస్ పార్టివేనని అన్నారు.ఎవరి బెదిరింపులకు భయపడాల్సింది లేదన్నారు.కార్యకర్తలకు అండగా తానుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మాజీ కౌన్సిలర్లు,మాజీ మార్కెట్ చైర్మన్లు,యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ శాసన సభ్యులు శ్రీధర్ కు జరిగిన అవమానం పై విచారణ జరిపించాలి

## దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన



**తెలంగాణ ముచ్చట్లు :** :మాజీ శాసన సభ్యులు కొండేటి శ్రీధర్ కు జరిగిన అవమానం పై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.వర్దన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని రామాలయంలో ఆదివారం జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహొత్సవ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కొండేటి శ్రీధర్ కు అవమానం జరిగినట్లుగా మీడియా కథనాల ద్వారా బహిర్గతం కావడంతో దళిత సంఘాలు స్పందించాయి. సోమవారం వర్దన్నపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం నుండి ప్రతి సంవత్సరం విధిగా ఈ ఉత్సవాలలో భాగస్వామి అవుతున్న స్తానికుడు మాజీ శాసన సభ్యులు,బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఈవిధంగా అస్పృశ్యతకు గురైతే సామాన్య దళిత,బలహీన వర్గాల పరిస్థితి మరీ దిగజారే విధంగా ఉందని అన్నారు.సంబంధిత అధికారులు ఉత్సవాలలో ఒక మాజీ శాసన సభ్యునికి జరిగిన అవమానకరమైన విషయాలపై పూర్తిగా విచారణ జరిపించి కారకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా క్షేత్ర స్థాయిలో సంబంధించిన ప్రోటోకాల్ నిర్వహణకు బాధ్యులను ఏర్పాటు చేయాలని మనవి చేశారు.తక్షణమే జరిగిన తప్పిదాలపై పూర్తి స్థాయిలో నివేదిక మీడియముందు తెలియపరచాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి సంఘటనలు సహజమే అని ప్రభుత్వ అధికారులు కొట్టిపారేస్తే మున్ముందు దళితులు ఇంకా తీవ్ర అవమానాలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రభుత్వ,ప్రభుత్వేతర కార్యక్రమాలను తమ చేతులలోకి తీసుకుని తమ ప్రజ్ఞ పాటవాలను ప్రదర్శిస్తూ సమర్థులను, నిజాయితీ పరులను,ప్రతిభావంతులను నిరుత్సాహ పరుస్తూ,నిస్పృహలకు గురిచేస్తూ వంది మాగదులకు ఆదిపత్యం ఇవ్వడం వలనే ఇటువంటి అవమానకరమైన పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయని వాపోయారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జన్ను రాములు,జన్ను నర్సయ్య,తుమ్మల శ్రీధర్,మిద్దెపాక రవీందర్,జక్కి శ్రీకాంత్,కొండేటి మహేందర్,తుమ్మల రవీందర్, వల్లందాసు కుమార్,ఐత రవికుమార్,ఎలుమకంటి గిరిప్రసాద్,కొండేటి మాధవ్,తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభలను విస్తృతంగా జరపండి

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు**

**తెలంగాణ ముచ్చట్లు :** :ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నేత,పి.డి.ఎస్.యు. వ్యవస్థాపకులు,ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నుండి 14 వరకు అన్ని విద్యాసంస్థల్లో విస్తృతంగా నిర్వహించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు పిలుపునిచ్చారు.సోమవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు పి.డి.ఎస్.యు. రాష్ట్ర కమిటీ ముద్రించిన కామ్రేడ్ జార్జిరెడ్డి 53 వర్ధంతి వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ కామ్రేడ్ జార్జి రెడ్డి జీనా హై తో మర్ నా సీఖో,కదం కదం ఫర్ లడ్ నా సీఖో అనే రణనినాదాన్ని విద్యార్థి లోకానికి అందించి విద్యార్థుల్లో చైతన్య జ్వాలలు రగిలించాడని గుర్తు చేశాడు.విద్యార్థుల హక్కులు,శాస్త్రీయ విద్యాసాధన, సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయంగా తుదికంట పోరాడాడని తెలిపారు. కామ్రేడ్ జార్జిరెడ్డి విద్యార్థుల్లో ప్రగతిశీల భావాలు పెంపొందిస్తూ 1972 ఏప్రిల్ 14న ఉస్మానియా యూనివర్సిటీలో




ఆర్ఎస్ఎస్,సంఘ్ పరివార్, ఏబీవీపీ లాంటి మతోన్మాద శక్తుల విచ్చు కత్తుల భౌతిక దాడికి,గుండెలెదురొడ్డి పోరాడుతూ వీరమరణం పొందాడని గుర్తు చేశారు.నేడు కేంద్ర ప్రభుత్వం పాఠ్య పుస్తకాల్లో ప్రవేశపెడుతున్న అశాస్త్రీయ,మూఢత్వ,మతోన్మాద భావజాలాన్ని అడ్డుకునేందుకు విద్యార్థులంతా జార్జిరెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. గ్రేటర్ వరంగల్ కార్యదర్శి వినయ్, కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షులు పి.అనూష,గణేష్,సహాయ కార్యదర్శులు చందన,యాదగిరి,కోశాధికారి సంగీత, నాయకులు శ్రీజ,పెరియార్,హరికృష్ణ,మనోజ్,రమ్య, వినీల,నవ్య,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# తాటి చెట్టుపై నుండి పడి చికిత్స పొందుతున్న గీతా కార్మికుడు మృతి





**తెలంగాణ ముచ్చట్లు :** :ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి జారి పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గీతా కార్మికుడు సోమవారం మృతి చెందాడు.నల్లబెల్లి గ్రామానికి చెందిన ముంజాల అనిల్ (35) ప్రతిరోజు లాగే కల్లు గీత వృత్తిలో భాగంగా ఆదివారం సాయంత్రం ఇంటి నుండి బయలుదేరి రాందాన్ తండ గ్రామంలో గుగులోతు నాను ఇంటి ముందు ఉన్న తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు సాయంత్రం 6:30 గంటల సమయంలో మోకు జారీ కిందపడి ఉన్నాడు.అక్కడే ఉన్న గుగులోతు నవీన్ చూసి గౌడ పెద్దమనిషి బొల్లపల్లి ప్రభాకర్ కు తెలియజేయగా అతను మృతుని భార్యకు సమాచారం అందజేశారు.వెంటనే సంఘటన స్థలానికి చేరుకోగా మృతుని కుడిచేయి, నడుము భాగంలో దెబ్బలు తగిలి ఉండగా వెంటనే మృతుని భార్య 108 అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున 6:40 గంటలకు మరణించాడు.మృతుని భార్య ముంజాల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రోల్ మోడల్ గా ఒంటిమామిడిపల్లి ప్రభుత్వ పాఠశాల

- అన్ని ప్రభుత్వ పాఠశాలలను నవీకరించుకునేందుకు కృషి చేయాలి
- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి







**తెలంగాణ ముచ్చట్లు :** :ఒంటిమామిడిపల్లి పాఠశాలను రోల్ మోడల్ గా తీసుకుని రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను నవీకరించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు.సోమవారం ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామంలోని పీఎం శ్రీ ఒంటిమామిడిపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ పాఠశాలను తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి పర్యవేక్షించారు.ఆయనతోపాటు రంగారెడ్డి జిల్లా ఆరుట్ల గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటు ఆరుట్ల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు సందర్శించారు.విద్యా కమిషన్ చైర్మన్ తో పాటు వీరంతా పాఠశాలలోని తరగతి గదులను పర్యవేక్షించారు.విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి విద్యార్థులను పలు అంశాలలో ప్రశ్నించి వారి ప్రతిభా పాటవాలను మెచ్చుకున్నారు. ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.తరగతిగదులతోపాటు ప్రీ ప్రైమరీ ప్లే టూల్స్,సైన్స్ ల్యాబ్,కంప్యూటర్ ల్యాబ్,మినరల్ వాటర్ ప్లాంట్,సీసీ కెమెరాల పర్యవేక్షణ వంటి అన్ని గదులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల సహకారం,పాఠశాల పేరెంట్స్ కమిటీ పనితీరును కొనియాడారు.ఈ పాఠశాల ఇంత అభివృద్ధి దిశగా నడుస్తుందంటే పేరెంట్స్ కమిటీ కృషి చాలా ఉందని అన్నారు.విద్యార్థుల భోజన సమయంలో విద్యార్థులతో పాటు భోజనం చేసి మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు బహు బాగున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు,తల్లిదండ్రులు ప్రైవేటు ఉపాధ్యాయులను నియమించుకుని స్టడీ హవర్స్ పెట్టుకోవడం చాలా ఆదర్శనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ పద్మజ,ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్,ఐనవోలు మండల విద్యాశాఖాధికారి పులి ఆనందం,బాలవికాస డైరెక్టర్ శౌరెడ్డి,తిరుపతి,ఆరుట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రియ,ఆరుట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి,ఆరుట్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ గౌడ్, ఒంటిమామిడిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సదానందం,సీనియర్ ఉపాధ్యాయులు బిట్ల మురళి క్రిష్ణ,ఉపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్,అమ్మ కమిటీ చైర్ పర్సన్ సకీనా బీ,పేరెంట్స్ కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్,వైస్ చైర్మన్ గోనె రాజు,పేరెంట్స్ కమిటీ సభ్యులు తాటికాయల ఆనందం,చిట్ల విద్యాసాగర్,ఏసిరెడ్డి రవీందర్, పాఠశాల అడ్వైజర్ మహమ్మద్ రఫీ,ఎస్ఎంసి మాజీ చైర్మన్ పొన్నాల రాజు,ఆరుట్ల పాఠశాలల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నడుచుకుంటూ వెళ్తున్న యువతి.. వెనకే వచ్చి పట్టుకున్న పట్టుకున్న వ్యక్తి.

**తెలంగాణ ముచ్చట్లు :** ఏప్రిల్ 6వ తేదీ ఆదివారం సాయంత్రం మేడ్చల్ రైల్వే స్టేషన్ సమీపంలో 19 ఏళ్ల యువతిపై ఓ దుండగుడు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. బాధితురాలు ఓ ప్రవేట్ ఉద్యోగిని. వర్క్ ముగించుకుని ఇంటికి నడుచుకుంటూ వెళుతుండగా నిందితుడు ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. దుండగుడు వెనుక నుండి వచ్చి లైంగికంగా వేధించాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ యువతి ఆకతాయి చెంపపై గట్టిగా కొట్టి.. అరవడవంతో.. నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఫిర్యాదు ఆధారంగా, మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తదుపరి చర్యల కోసం కేసును ప్రభుత్వ రైల్వే పోలీసులకు బదిలీ చేస్తారు. %దీచీూ% సెక్షన్ 75 కింద కేసు నమోదు చేసినట్లు మేడ్చల్ పోలీసులు తెలిపారు. మార్చి 22న కూడా ఓ యువతికి ట్రైన్‌లో ఈ తరహా వేధింపులే ఎదురయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువతి %వీమీూ% ట్రైన్‌లో ప్రయాణిస్తున్న సమయంలో ఓ యువకుడు ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆమె భయంతో రైలులోనుంచి బయటకుదూకేసింది. కంకర రాళ్లపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. స్పృహతప్పి పడిపోయిన బాధితురాల్ని అటువైపు వెళ్తున్నవారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. యువతి సికింద్రాబాద్‌లో తన మొబైల్ ఫోన్ డిస్‌ప్లే రిపేర్ చేయించుకుని మేడ్చల్‌కు తిరిగి వెళుతుండగా ఈ ఘటన జరిగింది.

# కనికరించని కరెంటోళ్లు..

- పచ్చటి పంట పశువుల పాలు
- పొట్ట దశలో ఎండిపోయిన 40 ఎకరాల వరి పంట
- మధ్యలోనే వాలిపోయిన 15 ఎకరాల జొన్న పంట
- 22 మంది రైతులు డీడీలు కట్టి సంవత్సరం గడుస్తున్న ఫలితం శూన్యం
- పంట పొలాల్లో నిరసన తెలిపిన రైతులు





**తెలంగాణ ముచ్చట్లు :** :ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు సాగు నీళ్లు లేక ఎండిపోతున్నాయి.చేసేదేమీ లేక రైతులు పశువులు,గొర్రెలు,మేకలకు మేతగా వదిలేస్తున్న దుస్థితి నెలకొంది.ఈ హృదయ విదారక దృశ్యాలు మండలంలోని కొండాపురం శివారు వ్యవసాయ పొలాల్లో దర్శనమిస్తున్నాయి.వివరాల్లోకి వెళ్తే.. కొండాపురం గ్రామాలకు చెందిన రైతులు సోమవారం వ్యవసాయ పొలాల్లో ఆందోళన వ్యక్తం చేశారు.22 మంది రైతులు 100 డివి ట్రాన్స్ ఫార్మర్ కోసం తలా 3550 రూపాయల చొప్పున బ్యాంకులో డీడీలు కట్టారు.డీడీలు కట్టి సంవత్సరం అవుతున్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు పాత 63 డివి ట్రాన్స్ ఫార్మర్ చాలాసార్లు ఓవర్ లోడుతో పనిచేయకుండా పోయినప్పటికీ దానినే మరమ్మతు చేసి ఏర్పాటు చేస్తున్నారు తప్ప 100 డివి ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయకుండా రైతులను అరిగోశ పెడుతున్నారని తెలిపారు.కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని కరెంటు అధికారులను కోరితే రెండు లక్షల 47 వేల రూపాయలు చెల్లిస్తేనే ఏర్పాటు చేస్తామని చెప్పినట్లు తెలిపారు.కష్టకాలంలో ఉన్న మేము అన్ని డబ్బులు ఎలా ఇస్తామని వారు బాధపడుతున్నారు.ట్రాన్స్ ఫార్మర్ కు ఓవర్ లోడ్ పడడంతో బాధిత రైతులు వాటాల వారీగా వ్యవసాయ మోటార్లను ఉపయోగించుకున్నట్లు చెప్పారు.దాంతో వరి పంటకు సాగునీరు అందకపోవడంతో పొట్ట దశలో సుమారు 40 ఎకరాల వరి పంట ఎండిపోయిందని రైతులు బరువెక్కిన హృదయాలతో కన్నీరు పెట్టుకుంటున్నారు.15 ఎకరాలు వేసిన మొక్కజొన్న పంట గింజ ముదిరే సమయానికి నీరు లేక మధ్యలోనే వాలిపోయిందని చూపెడుతున్నారు. దాంతో దిక్కుతోచని పరిస్థితుల్లో బాధిత రైతులు ఎండిన పంటను పశువుల మేపుతున్నారు. చేతికి అందిన పంట చూస్తుండగానే ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనికి అంతటిక కారణం విద్యుత్ శాఖ అధికారులు అని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ట్రాన్స్ ఫార్మర్ మార్చాలని రైతులు వేడుకుంటున్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**తెలంగాణ ముచ్చట్లు :** బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమ వారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. నీరు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యా యాలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం తెలం గాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిం దన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలు పెరుగని పోరాటాలు చేసిందన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మెతో కేంద్రాన్ని కదిలించిం దన్నారు.

రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలం గాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ ఎస్, బీఆర్ఎస్‌గా ఆవిర్భవిం చిందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మ కమైన మార్పులు తీసుకువచ్చిందని, రైతు లకు, బడుగు, బలహీనవర్గాలకు, దళి తులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్‌దన్నారు. ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశా నిర్దేశం చేయనున్నారని, ప్రజలు హాజరై విజయవంతం చేయాల న్నారు. నాయకులు మెతుకు దేవరాజ్, కుమ్మరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273




# సినిమా




## హీరోయిన్లకు ధీటుగా రవితేజ కూతురు..

మాస్ మహారాజా రవితేజ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఎలాంటి బ్యాగ్రౌండ్ సపోర్ట్ లేకుండా నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టిన ఆయన.. మొదట్లో సినిమాల్లో సైడ్ రోల్స్ పోషించారు. ఆ త్రవాత హీరోగా మారి వరుస హిట్స్ అందుకున్నారు. హిట్టు, ప్లాపులతో సంబంధం లేకుండా బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకున్నారు. వయసు పెరుగుతున్నప్పటికీ ఏమాత్రం ఎనర్జీ లెవర్స్ తగ్గకుండా కుర్రహీరోలకు సైతం గట్టిపోటీనిస్తున్నారు. విభిన్నమైన కాన్సెప్ట్ చిత్రాలను ఎంచుకుంటూ ప్రేక్షకలను అలరిస్తున్నారు. ఇటీవలే మిస్టర్ బచ్చన్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చింది. ప్రస్తుతం మాస్ మహారాజా తన తర్వాతి సినిమా చిత్రీకరణలో బిజీగా ఉన్నారు.ఈ క్రమంలోనే తాజాగా సోషల్ మీడియాలో రవితేజ ఫ్యామిలీ ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. కొద్ది రోజుల క్రితం తన ఫ్యామిలీతో కలిసి జపాన్, బ్యాంకాక్ వంటి దేశాలకు వెకేషన్ వెళ్లారు రవితేజ. ఇందుకు సంబంధించిన ఫోటోస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అందులో రవితేజ భార్య, కొడుకు, కూతురుతోపాటు మరికొందరు బంధువులు కనిపించారు. ఈ ఫోటోలలో రవితేజ కూతురు మోక్షద భూపతి రాజు స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. బయట పెద్దగా కనిపించని మోక్షద ఫోటోస్.. ఇప్పుడు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మోక్షద త్వరలోనే సినిమాల్లోకి వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.కానీ కథానాయికగా కాకుండా నిర్మాతగా సినీరంగంలోకి ఎంట్రీ ఇవ్వనుందట. తండ్రి బ్యానర్ ఆర్ టీ టీమ్ వర్క్స్ కాకుండా కొత్తగా మరో బ్యానర్ స్టార్ట్ చేసి సినిమాలను నిర్మించాలనుకుంటుందట. ప్రస్తుతం మోక్షద సితార సంస్థలో చేరి ప్రొడక్షన్ మెళకువలు నేర్చుకునే పనిలో ఉందని టాక్. మరోవైపు రవితేజ తనయుడు మహాధన్ సైతం సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.



# మామిడి పూత ఎప్పుడైనా తిన్నారా?



వేసవిలో అందం , ఆరోగ్యం రెండింటినీ కాపాడుకోవాలనుకునే వారు మామిడి పండ్లను తినాలని పోషకాహార నిపుణులు అంటున్నారు. మామిడి పండుకే కాదు, చెట్టుకు కూడా అనేక ఔషధ గుణాలు ఉన్నాయని చెబుతారు. మామిడి పండ్లే కాకుండా, దాని ఆకులు, బెరడు, పువ్వులు కూడా ఆరోగ్యానికి మంచివట. అందుకే వీటిని ఇప్పటికీ అనేక రకాల ఔషధాలలో ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా మామిడి పువ్వులు ఆరోగ్యానికి చాలా మంచివని, ఈ పువ్వులను అనేక రకాల ఔషధాలకు ఉపయోగించవచ్చని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఈ పువ్వుల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..మామిడి పువ్వులలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా కాపాడుతుంది. అందువల్ల ఇది డయాబెటిస్ ప్రమాదాన్ని నివారిస్తుంది.

మామిడి పువ్వులు శోథ నిరోధక, యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటాయి. అవి మొటిమల వంటి చర్మ సమస్యల నుంచి మిమ్మల్ని రక్షిస్తాయి. ఇది చర్మ కాంతిని కూడా పెంచుతుంది.

మామిడి పువ్వులలో చాలా పోషకాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అవి అజీర్ణం, ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలను తొలగిస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

మామిడి పువ్వులు యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో సమృద్ధిగా ఉంటాయి. అవి వాపు వంటి సమస్యలను తగ్గిస్తాయి. కీళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆర్థరైటిస్ నుండి ఉపశమనం కలిగిస్తుంది.

ఈ పువ్వులు రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. దీనివల్ల అనేక రకాల ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. ఇది గుండెను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది. దగ్గును తగ్గించడానికి మామిడి పువ్వులను కూడా ఉపయోగిస్తారు. ఇది ఆస్తమా, బ్రోన్కైటిస్ మొదలైన శ్వాసకోశ సమస్యల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుతుంది.

మామిడి పువ్వులలో ఫైబర్ ఉంటుంది. దీన్ని తినడం వల్ల మీ బరువును అదుపులో ఉంచుకోవచ్చు. బరువు తగ్గాలనుకునే వారు ఈ పువ్వును తినవచ్చు. వేసవిలో చాలా మంది ముక్కు దిబ్బడతో బాధపడుతుంటారు. ఈ సమస్య తరచుగా వేడి వల్ల వస్తుంది. అలాంటి సమయాల్లో మామిడి పువ్వుల సువాసనను పీల్చడం వల్ల ఈ సమస్య నయమవుతుంది.

మామిడి పువ్వులలోని పోషకాలు ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలను నివారిస్తాయి. ఇది అలసటను కూడా తగ్గిస్తుంది.

# స్టాక్ మార్కెట్లో గందరగోళం.. 5 నిమిషాల్లోనే 19 లక్షల కోట్లు అవిరి!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల ప్రకటన తర్వాత ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లలో తుఫాను నెలకొంది. అదే సమయంలో భారత స్టాక్ మార్కెట్లు కూడా వారంలోని మొదటి ట్రేడింగ్ రోజున భారీ క్షీణతను చవిచూశాయి. సెన్సెక్స్ 3000 పాయింట్లకు పైగా పడిపోయింది. నిఫ్టీ కూడా 1000 పాయింట్లకు పైగా పడిపోయింది. ఈ వారం మధ్యలో ఆర్‌బిఐ ద్వైమాసిక ద్రవ్య విధానం ప్రకటించింది. ఆ తర్వాత ఐటి మేజర్ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (%ఐజూ%) అధికారిక నాల్గవ త్రైమాసిక ఆదాయాలు ఉంటాయి.స్టాక్ మార్కెట్లో భారీ క్షీణత కనిపిస్తోంది. దీనివల్ల స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు భారీ నష్టాలను చవిచూశారు. పెట్టుబడిదారులు 5 నిమిషాల్లో రూ. 19 లక్షల కోట్లకు పైగా నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. శుక్రవారం మార్కెట్ ముగిసినప్పుడు బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ. 4,03,34,886.46 కోట్లుగా ఉండగా, సోమవారం ఉదయం 9.20 గంటలకు ఇది రూ. 3,83,95,173.56 కోట్లకు పడిపోయింది.ట్రంప్ సుంకాల తర్వాత స్టాక్ మార్కెట్లు భారీగా పతనం:ఆస్ట్రేలియన్ స్టాక్ మార్కెట్ 6.4% పడిపోయింది.సింగపూర్ ఎక్స్ఛేంజ్ మార్కెట్ 7% కంటే ఎక్కువ పడిపోయింది. షాంఘై ముడి చమురు 7% తగ్గింది.హాంకాంగ్ హాంగ్ సెంగ్ ఇండెక్స్ మార్కెట్ 9.28% పడిపోయింది.జపాన్ స్టాక్ మార్కెట్ దాదాపు 20% పడిపోయింది.తైవాన్ స్టాక్ మార్కెట్ 15% పడిపోయింది. పెట్టుబడిదారులు 5 నిమిషాల్లోనే రూ. 19,39,712.9 కోట్లు కోల్పోయారు. ట్రేడింగ్ సెషన్‌లో ఈ నష్టం పెరగవచ్చు. నిజానికి అమెరికన్ సుంకాల ప్రభావం భారత మార్కెట్‌పైనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లపై కూడా కనిపిస్తుంది. ప్రతిచోటా భారీ క్షీణత ఉంది. ఆస్ట్రేలియా, జపాన్, తైవాన్ మార్కెట్లలో కూడా భారీ క్షీణత కనిపించింది. సుంకాలు చాలా మంచివని, సుంకాలు అనేవి ఒక మెడిసిన్ లాంటివని డోనాల్డ్ ట్రంప్ చెప్పుకొచ్చారు. ముఖ్యంగా చైనా, యూరోపియన్ యూనియన్‌తో తమకు వాణిజ్య లోటు భారీగా ఉందనీ, ఈ సమస్యకు ఇప్పటి సుంకాలు పరిష్కారం చూపుతాయని ట్రంప్ ఈ పోస్టులో వివరించారు.

# పరేషాన్ చేస్తున్న అశ్విన్ ఛానల్.




ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి అంచనాలతో వచ్చిన సీనియర్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రస్తుతం క్రీడా పరంగా నిరాశపరిచిన దశలో ఉన్నాడు. అతని బౌలింగ్ ప్రదర్శన తీవ్ర విమర్శలకు గురవుతుండగా, తాజాగా ఓ వివాదంలో చిక్కుకుని మరింత ఒత్తిడిని ఎదుర్కొంటున్నాడు. ఈ సీజన్‌లో అశ్విన్ సగటు 40, ఎకానమీ 9కి పైగా ఉండటంతో అతని ఆటతీరు అభిమానుల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. అంతేకాక, సీఎస్కే టీమ్ మొత్తంగా కూడా దెబ్బతినడంతో జట్టులోని బలహీనతలు స్పష్టంగా బయటపడుతున్నాయి. నాలుగు మ్యాచుల్లో మూడింటిలో ఓటమి చవిచూసిన సీఎస్కే ప్రస్తుతం పాయింట్ల పట్టికలో కూడా దిగజారింది. ముఖ్యంగా కీలక బ్యాటర్లు విఫలమవుతూ జట్టును ఒత్తిడిలోకి నెట్టారు. అయితే, ఈ నీలినీడల మధ్య మాత్రం స్పిన్నర్ నూర్ అహ్మద్ మాత్రమే మంచి ప్రదర్శనతో మెరిసిపోతున్నాడు. ఇప్పటి వరకు నాలుగు మ్యాచ్‌ల్లో 10 వికెట్లు పడగొట్టి లీగ్‌లో టాప్ బౌలర్లలో ఒకడిగా నిలిచాడు.అయితే ఈ నూర్ అహ్మద్ గురించి రవిచంద్రన్ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్‌లో ఓ ప్యానలిస్ట్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. ఏప్రిల్ 5న ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్ అనంతరం ఆ ఛానెల్‌లో నూర్‌ను సీఎస్కే ఎంపిక చేయాల్సిన అవసరం లేదని అతడిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీనిపై ఆన్‌లైన్‌లో ఆగ్రహావేశాలు వ్యక్తమవ్వడంతో అశ్విన్ ఛానెల్ దీనిపై వివరణ ఇచ్చింది. ఈ కామెంట్లకు అశ్విన్‌కు సంబంధం లేదని స్పష్టంచేసిన ఛానెల్, ఈ సీజన్‌లో ఇకపై సీఎస్కే మ్యాచ్‌లను కవర్ చేయదని అధికారికంగా ప్రకటించింది. “మా అతిథులు చేసిన వ్యాఖ్యలు అశ్విన్ వ్యక్తిగత అభిప్రాయాలను ప్రతిబింబించవు. చర్చలు స్థూలంగా కాకుండా ఉద్దేశపూర్వకంగా ఉండాలి” అని వారు తెలియజేశారు. ఇక ఈ వివాదంపై సీఎస్కే హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా స్పందించారు. “అశ్విన్‌కు యూట్యూబ్ ఛానెల్ ఉందని నాకు తెలియదు. నేను వాటిని ఫాలో అవ్వను. అది అప్రమేయమైన విషయం” అని పేర్కొంటూ మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యల తర్వాత ఈ వివాదం మరింత హాట్ టాపిక్‌గా మారింది. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో టీమ్ ఎంపికపై మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ ఆసక్తికర సలహాలు ఇచ్చారు. “జామీ ఓవర్టన్ స్థానంలో డెవాన్ కాన్వే రావాలి. త్రిపాఠిని డ్రాప్ చేసి అన్షుల్ కాంబోజ్‌ను తీసుకోవాలి. అశ్విన్‌ను మాత్రం టీమ్‌లో ఉంచాలి కానీ పవర్‌ప్లేలో కాకుండా మిడిల్ ఓవర్లలో అతని నుంచి మెరుగైన ప్రదర్శన ఆశించవచ్చు” అని తన యూట్యూబ్ ఛానెల్‌లో వ్యాఖ్యానించారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA, Printed at Amulya Publications and Printers Graphics, H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda, 506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor: BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in